01-03-2025
శనివారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 163 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB
జయభేరి

## మార్క్ చూపించిన మీనాక్షి



✍ జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:

డప్పుచప్పుళ్లు లేవు.. దండలు, సన్మానాలు లేవు, స్పెషల్ ఫ్లయిట్ లేదు.. కన్వాయ్, సెక్యూరిటీ లేదు.. సాధారణ కాంగ్రెస్ కార్యకర్తలా హైదరాబాద్‌లో ల్యాండ్ అయ్యారు. ఆమె పేరే మీనాక్షి నటరాజన్. తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌చార్జ్. వచ్చీ రావడంలోనే తన మార్క్ ఏంటో చూపించారు.టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం కోసం హైదరాబాద్‌కు మీనాక్షి నటరాజన్ వచ్చారు. దిల్‌కుశ్ గెస్ట్‌హౌస్‌లో మీనాక్షి నటరాజన్‌ను కలుసుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సీఎం రేవంత్ వెంట పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఉన్నారు. అయితే ఈ భేటీకి అద్దంకి దయాకర్‌ను తన వెంట తీసుకెళ్లారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది.కాగా, తమ పార్టీలో అంతర్గత రాజకీయాలు లేవని మీనాక్షి నటరాజన్ చెప్పారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయనీ, అందరి అభిప్రాయాలకు సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. అటు మీనాక్షి రాకపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. ప్రభుత్వాన్ని, పార్టీని మీనాక్షి నటరాజన్ సమన్వయం చేస్తారని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి అన్నారు. పార్టీలో ఇప్పటి వరకూ జరిగిన వాటి గురించి మర్చిపోండి. ఇకపై మీనాక్షి ఆధ్వర్యంలో కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు. మీనాక్షి నటరాజన్ బాగా పనిచేస్తారనే నమ్మకం ఉందని జగ్గారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు..

## హాట్ హాట్ సీజన్ లో అందాల పోటీలు



✍ జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 28:

మిస్ వరల్డ్ పోటీలు అంటే ప్రపంచంలోనే ఓ అరుదైన , అద్వితీయమైన వేడుక. వివిధ దేశాల నుంచి సుందరీమణులు పాల్గొనే ఈ వేడుకలకు ఈసారి తెలంగాణలోని హైదరాబాద్ వేదిక కానుంది. ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వడం అనే మాట వింటుంటేనే హైదరాబాద్ జోష్ పెంచుతుంది. ఒక్కసారి ప్రపంచం దేశాలన్ని హైదాబాద్ వైపు చూపుతిప్పుకునే ఆ రోజు అతి చేరువలోనే ఉంది. ఈ ఏడాది ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్‌లో చెయ్యాలని నిర్వాహకులు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. దీంతో 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటడానికి తెలంగాణకు ఇదొక గొప్ప అవకాశం కానుంది. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు

...మిగతాది 2 లో

## సేఫ్ ఇన్వెస్ట్ మెంట్ గా బంగారం

మిగతాది 2 లో



హైదరాబాద్ గచ్చిబౌలీలో విజ్ఞాన్ వైభవ్ 2025 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉంది. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. బీడీఎల్, డీఆర్‌డీఓ, మిదాని, హెచ్ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయి. ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయి.

# డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ గా ప్రకటించాలి

✍ జయభేరి, హైదరాబాద్:

రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టడంలో తెలంగాణ ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ మేరకు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కావాలన్నారు. దేశ రక్షణ రంగానికి ముఖ్య కేంద్రాలుగా ఉన్న హైదరాబాద్ బెంగళూరు నగరాల మధ్య డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ని కోరారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన విజ్ఞాన్ వైభవ్ 2025 ప్రదర్శనను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సభా ప్రాంగణంలో శాస్త్ర రంగంలో దిగ్గజులైన దివంగత భారతరత్నాలు సీవీ రామన్, అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి కీలక అంశాలను ప్రస్తావించారు..

దేశాన్ని రక్షించడంలో మన హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. లక్షలాది మంది విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తి, దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతి ఏటా లక్షకు పైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళుతున్నారు. వారిలో దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నాం. తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్థవంతమైన ఇంజినీర్లు అందించేందుకు ప్రయత్నిస్తున్నాం. దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారుచేయడం మరింత ముఖ్యం.

...మిగతాది 2 లో

# 3,22,359 కోట్లుతో ఏపీ వార్షిక బడ్జెట్

- రెవెన్యూ వ్యయం రూ. 2,51,162 కోట్లు.
- రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు
- 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఏపీ రూ.3,22,359 కోట్లుతో వార్షిక బడ్జెట్ ను అర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ. 2,51,162 కోట్లు.రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు. ద్రవ్య లోటు రూ. 79,926 కోట్లు. మూల ధన వ్యయం రూ.40,635 కోట్లు. అమరావతి నిర్మాణం కోసం రూ.6,000 కోట్లు. రహదారుల నిర్మాణానికి రూ.4,220 కోట్లు కేటాయింపు చేసారు. వ్యవసాయానికి రూ.48 వేల కోట్లు, పాఠశాల విద్యాశాఖకు రూ. 31,806 కోట్లు, బీసీ సంక్షేమం కోసం రూ.23,260 కోట్లు, వైద్యరోగ్య శాఖకు రూ.19,265 కోట్లు, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధికి రూ.18,848 కోట్లు. జలవనరుల శాఖకు రూ.18,020 కోట్లు, పురపాలక శాఖకు రూ.13,862 కోట్లు. ఇంధన శాఖకు రూ.13,600 కోట్లు. సాంఘిక సంక్షేమానికి రూ. 10,909 కోట్లు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ. 10కోట్లు
- రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ సీఎం కాల్ సెంటర్ కోసం రూ.101 కోట్లు..
- ఎన్టీఆర్ భరోసా కోసం రూ.27,518 కోట్లు
- ఆదరణ పథకం కోసం వెయ్యి కోట్లు..
- డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కోసం రూ.3,486 కోట్లు..
- తల్లికి వందనం పథకం కోసం రూ.9,407 కోట్లు..
- దీపం 2.0 కోసం రూ.2,601 కోట్లు, ఆర్థికంగా వెనుకబడినవారి సంక్షేమానికి రూ. 10,619 కోట్లు. రవాణా శాఖకు రూ.8,785 కోట్లు కేటాయింపు జరిగింది.




- అంకెల గారడీలా రాష్ట్ర బడ్జెట్
- ఆత్మస్తుతి-పరనిందకే పరిమితమైన బడ్జెట్
- చంద్రబాబు, లోకేష్ ల పొగడ్తలతో ముంచెత్తారు
- గత ప్రభుత్వాన్ని దూషించడానికే ప్రాధాన్యత
- ఏ ఒక్క వర్గానికి మేలు చేయని బడ్జెట్ ఇది
- ఎన్నికల హామీల అమలుకు కేటాయింపులు ఏవీ?
- తల్లికి వందనం, అన్నదాత సుఖీభవకు అరకొర కేటాయింపులు
- నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేదు
- మహిళలకు ఉచిత బస్సు ఊసే కనిపించలేదు
- వైయస్ఆర్ సీపీ ఎమ్మెల్సీల ధ్వజం

✍ జయభేరి, అమరావతి:

కూటమి ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెల గారడీలా ఉందని వైయస్ఆర్సీపీకి

...మిగతాది 2 లో

ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్..

స్వాతంత్ర్యానికి ముందు కూడా, తర్వాత కూడా హైదరాబాద్లో బీడీఎల్, హెచ్ఎచ్ఎల్, మిదాని, డీఆర్డీఓ వంటి అనేక సంస్థలు దేశ రక్షణ కోసం ఉత్పత్తి రంగంలో విశేషంగా పని చేస్తున్నాయి. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయని అన్నారు. గతంలో మీతో చర్చించినట్టుగా హైదరాబాద్బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ గా ప్రకటించాలి. తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయి. రాకెట్ తయారీ సహా ఆకాశ మార్గం (స్కై రూట్) వంటి స్టార్టప్ల అభివృద్ధి చెందుతాయి. అందుకోసం మీ సహకారం, మద్దతు అవసరం. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు మేము ప్రయత్నిస్తామని అన్నారు.

## హాట్ సీజన్ లో అందాల పోటీలు

చాటేందుకు అరుదైన ఘట్టం కానుంది.ఈ ఏడాది అందాల పోటీలకు అనువైన ప్రదేశంగా తెలంగాణను ఎంచుకోవడం, అందులోనూ హైదరాబాద్ వంటి మహానగరం ఈ వేడుకులకు సిద్ధమవ్వడం ఈ ప్రభుత్వంలో జరిగే ఓ అద్వితీయం వేడుకగా చెప్పవచ్చు.ఈ ఏడాది మేనెలలో నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతోపాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్లో నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్లో 120కి పైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఎ పర్పస్ అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలకబోతుంది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు ప్రారంభం కానున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే ఉంటుంది. ప్రస్తుత మిస్ వరల్డ్ తర్వాత అందాల సుందరి కిరీటాన్ని ఎవరు ధరిస్తారో గ్రాండ్ ఫినాలే రోజు తేలనుంది.గతంలో న్యూఢిల్లీ, ముంబైలో ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. 71వ ఎడిషన్ ముంబైలోనే జరిగింది. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. ఐటీ, ఫార్మాసూటికల్, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో దూసుకెళ్తున్న తెలంగాణకు ఈ అవకాశం దక్కడం నిజంగా గర్వించదగ్గ విషయమే. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేసినట్లు సమాచారం. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానాలు పంపుతోంది. గొప్ప చేనేత వారసత్వం, అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు, అరుదైన వంటకాలు, విభిన్నమైన కళా వారసత్వమున్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్మెన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ తాజాగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేసారు.మిస్ ఇండియా పోటీలు అంటేనే సుందరీమణుల అలరిస్తారు. అందులోనూ మిస్ వరల్డ్ పోటీలు అంటే ఇంక మాటల్లో చెప్పక్కర్లేదు. ఎంత ఆహ్లాదంగా ఉంటుంతో, అంతే స్థాయిలో వివిధ దేశాల యువతుల మధ్య గట్టిపోటీ కూడా సర్వసాధారణం. ఈ పోటీల వేదికగా హైదరాబాద్ బ్రాండ్ వాల్యూని మరింత పెంచడంతోపాటు, ప్రపందేశాల ప్రతినిధులను ఆకట్టుకునేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది తెలంగాణ ప్రభుత్వం.

## ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ డే వేడుకలు

■ పాల్గొన్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత

✍ **జయభేరి, సికింద్రాబాద్:**

తార్నాక డివిజన్ లాలాపేట్ గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ లో నేషనల్ సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ను సందర్శించి, విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థుల సృజనాత్మకతను, శ్రద్ధను అభినందించిన ఆమె, విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే, నూతన టెక్నాలజీలు, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) వంటి పురోగతులను అభివృద్ధి చేసి, మన భారతదేశాన్ని మరియు ప్రపంచాన్ని వైజ్ఞానికంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యత యువతపై ఉందని ఆమె ప్రస్తావించారు.

## పింక్ బుక్ అమలు చేస్తాం



✍ **జయభేరి, నాగర్ కర్నూలు:**

నాగర్ కర్నూల్ జిల్లా సింగోటంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు పై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా నుంచి చెబుతున్నా... కచ్చితంగా పింక్ బుక్కు మైంటైన్ చేస్తాం. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే ఎంత పెద్ద నాయకులైనా, అధికారులనైనా ఎవరిని వదిలిపెట్టం. పింక్ బుక్కులో అందరి చిట్టా రాసుకుంటాం. మాకు కూడా టైం వస్తుంది... అప్పుడు అందరి సంగతి చెప్తాం. మంత్రి జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ కార్యకర్తలను తీవ్రంగా వేధిస్తున్నారు. చిన్న విమర్శ చేసినా, ప్రశ్నించినా అక్రమ కేసులు పెట్టిస్తున్నారు. శ్రీధర్ రెడ్డి అనే కార్యకర్తను దారుణంగా చంపేసినప్పటికీ పోలీసులు కేసు దర్యాప్తును ముమ్మరం చేయడం లేదు. కాంగ్రెస్ నాయకులు హంతకులకు కొమ్ముకాస్తున్నారు. తమ మీటింగు కోసం ఫ్లెక్సీలు కడితే పరమేశ్వర్ అనే కార్యకర్తపై జూపల్లి దాడి చేయించారు. ఇదేమి రాజ్యం? కాంగ్రెస్ నాయకులు ఎందుకు భయపడుతున్నారు? కొల్లాపూర్ నియోజక వర్గానికి జూపల్లి కృష్ణారావు టూరిస్ట్ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఎప్పుడో ఒకసారి మాత్రమే ఆయన నియోజకవర్గానికి వస్తున్నారు. సన్న వడ్లకు బోనస్ అని చెప్పి భోగస్ చేసిన ప్రభుత్వం. రైతు భరోసా, రుణమాఫీ గ్రామాల్లో సగం మందికి కూడా రాలేదని అన్నారు.

## కోరుట్లలో తల్వార్ తో యువకుడు వీరంగం

■ ఇద్దరికి గాయాలు... జగిత్యాల ఆసుపత్రికి తరలింపు
■ మత్తులో హల్ చల్ చేసిన యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

✍ **జయభేరి, జగిత్యాల :**

జగిత్యాల జిల్లా కోరుట్లలో యువకుడు తల్వార్ తో హల్ చల్ చేశాడు. కొత్తబస్టాండ్ వద్ద ఇద్దరు యువకులపై దాడి చేయగా ఇద్దరు గాయపడ్డారు. దుకాణానికి ఎదురుగా మరో వ్యక్తి తోపుడు బండి అడ్డం పెట్టి వ్యాపారం చేస్తున్నాడని దుకాణం యజమాని ప్రశ్నించడంతో ఇరువురి మధ్య గొడవ పెరిగి కత్తులతో దాడి వరకు వెళ్ళింది. ఒక్కసారిగా కత్తితో దాడి చేయడంతో అక్కడ ఉన్న ప్రజలు పరుగులు తీశారు. దాడిలో బార్బర్ షాప్ నిర్వాహకులు రేవంత్, సుమంత్ గాయపడ్డారు. ఇద్దరిని జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. దాడిలో ఓ బైక్ దగ్ధమయ్యింది. తల్వార్ తో యువకుడు హల్ చల్ చేసిన విజువల్స్ సిసి కెమెరాలు రికార్డు అయ్యాయి. కత్తితో దాడికి పాల్పడిన రాజస్థాన్ కు చెందిన పానీపూరి బండి నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మత్తులో వీరంగం చేసినట్లు భావిస్తున్నారు.

# సేఫ్ ఇన్వెస్ట్ మెంట్ గా బంగారం

**చూస్తుండగానే బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రేపో మాపో గోల్డ్ రేట్లు రూ. లక్ష దాటినా ఆశ్చర్యపోనక్కర్లేదు. దీంతో బంగారంపై ఇన్వెస్ట్ చేసేందుకు చాలా మంది ఎదురుచూస్తున్నారు. బంగారానికి భారతీయులకూ విడదీయరాని బంధం ఉంది. బంగారం ఇప్పటికీ, ఎప్పటికీ దర్పానికి ప్రతీక.**



బలమైన ఫైనాన్షియల్ బ్యాకప్గానూ చెప్పుకోవచ్చు.వ్యక్తులకే కాదు, దేశాలకు, వివిధ ఆర్థిక సంస్థలకు కూడా బంగారం ఓ రిజర్వ్ మెకానిజం. అందుకే పుత్తడిని దాచుకోవడం ప్రపంచవ్యాప్తంగా ఓ కల్చర్గా ఉంది. ఇంతకీ బంగారం పెట్టుబడుల్లో ఎన్ని ఆప్షన్స్ ఉన్నాయి? చీప్ అండ్ బెస్ట్ ఆప్షన్ ఏది? ఖరీదైన ఎంపికల వెంట ఎందుకు పడుతున్నాం? చరిత్రలో బంగారం ఇచ్చిన రాబడులు ఎలా ఉన్నాయిఒకప్పటిలాగా కాకుండా బంగారంలోనూ డిజిటల్ గోల్డ్, బాండ్స్ ఇలా రకరకాల పెట్టుబడి మార్గాలు పుట్టుకొచ్చాయి. మరి బంగారంపై పెట్టుబడి పెట్టొచ్చా అందులో ఉన్న రిస్క్ ఏంటి అనే విషయాలు తెలుసుకోండి.ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో బంగారాన్ని విలువైన ఆస్తిగా భావిస్తుంటారు. కేంద్ర బ్యాంకులు, సంస్థాగత పెట్టుబడిదారుల దగ్గరి నుంచి సాధారణ వ్యక్తులు కూడా బంగారాన్ని కోరుకుంటారు. దశాబ్దాలుగా భారతదేశం అతిపెద్ద వినియోగదారులలో ఒకటిగా బంగారమే ఉంది.

ఈ పసుపు లోహం దేశ సంస్కృతిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. పండుగలు, శుభ సందర్భాలలోనే కాదు పెట్టుబడుల పరంగానూ బంగారమే మొదటి ఆప్షన్ గా ఎంచుకుంటారు. రానున్నది పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో గోల్డ్ అమ్మకాలు పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే 10గ్రాముల బంగారం ధరలు ఆల్ టైమ్ గరిష్ట స్థాయి రూ. 80,000 కి చేరుకున్న సంగతి తెలిసిందే. అయితే బంగారంలో పెట్టుబడి పెట్టేందుకు మార్కెట్లో అందుబాటులో ఉన్న ఆప్షన్లు ఇవేభారత ప్రభుత్వం తరపున రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) జారీ చేసిన ప్రభుత్వ భద్రత. ఇది గ్రాముల బంగారంలో సూచించబడుతుంది. భారతదేశంలోని బంగారం ధరతో ముడిపడి ఉంటుంది. ఇది వడ్డీబేరింగ్ బాండ్లు, సంవత్సరంలో రెండు వాయిదాలలో చెల్లించే 2.5% పీఏ వడ్డీని కలిగి ఉంటుంది.

> **బంగారాన్ని కొనుగోలు చేయడానికి బదులుగా, మీరు బంగారాన్ని ఇంటర్నల్ గా పెట్టుబడి పెట్టాలనుకుంటే ఇవి ఎంచుకోవచ్చు. ఇవి కూడా మార్కెట్ హెచ్చుతగ్గులకు లోబడి ఉంటాయిబంగారంలో పెట్టుబడి పెట్టే మ్యూచువల్ ఫండ్స్ ఇవి. ఇవి గోల్డ్ ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటిఎఫ్లు) లేదా గోల్డ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (గోల్డ్ ఎఫ్ఓఎఫ్లు) రూపంలో ఉంటాయి.**

అయితే, అవి స్థిర పరిపక్వత కాలంతో వస్తాయి. ఈ సమయంలో బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతాయి.బంగారంలో పెట్టుబడి పెట్టే ఒక రకమైన ఫండ్. ఈ నిధులు సాధారణ స్టాక్ల లాగానే పని చేస్తాయి. స్టాక్ మార్కెట్ లో వీటి ద్వారా ట్రేడింగ్ జరుగుతుంది. బంగారాన్ని కొనుగోలు చేయడానికి బదులుగా, మీరు బంగారాన్ని ఇంటర్నల్ గా పెట్టుబడి పెట్టాలనుకుంటే ఇవి ఎంచుకోవచ్చు. ఇవి కూడా మార్కెట్ హెచ్చుతగ్గులకు లోబడి ఉంటాయిబంగారంలో పెట్టుబడి పెట్టే మ్యూచువల్ ఫండ్స్ ఇవి.

ఇవి గోల్డ్ ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటిఎఫ్లు) లేదా గోల్డ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (గోల్డ్ ఎఫ్ఓఎఫ్లు) రూపంలో ఉంటాయి. భౌతిక బంగారాన్ని నిల్వ చేయడంలో ఇబ్బంది లేకుండా, ఎలక్ట్రానిక్గా పెట్టుబడి పెట్టవచ్చు. బంగారం ధరలపై ఇవి ఆధారపడి ఉంటాయి. ప్రత్యక్ష బంగారం ధర కారణంగా, గోల్డ్ ఈటిఎఫ్ హోల్డింగ్లపై పూర్తి పారదర్శకత ఉంటుంది. భౌతిక బంగారాన్ని కలిగి ఉండటం కంటే సురక్షితమైనది. ఆభరణాల వ్యాపారులు అందించే బంగారు పొదుపు పథకాలు తరచుగా సులభంగా, సౌకర్యవంతంగా అనిపిస్తుంటాయి. ఆభరణాల కొనుగోళ్లపై ఆకర్షణీయమైన తగ్గింపులు పొందొచ్చు. మార్కెట్ ధరతో సంబంధం లేకుండా మీరు కొన్న సమయంలో ఉన్న ధరకే బంగారాన్ని పొందొచ్చుఅయితే, అవి ఇతర ఎంపికలతో పోలిస్తే అధిక ఛార్జీలతో వస్తాయి మరియు తక్కువ సౌలభ్యాన్ని అందిస్తాయి.మీరు ఉత్తమమైన బంగారం పెట్టుబడి మార్గాల కోసం చూస్తుంటే ముందుగా వాటి రిస్క్ ను అంచనా వేయడం చాలా ముఖ్యం. ముందుగా ఈ కింది అంశాలను పరిగణలోకి తీసుకోండి.. మీరు ఒక పండుగ సందర్భంగా ఆభరణాలను కొనుగోలు చేస్తుంటే, అది పెట్టుబడి కంటే వినియోగ వస్తువు అని గుర్తుంచుకోండి - అయితే చివరికి అది ఒకటిగా ఉపయోగపడుతుంది. బంగారాన్ని కొని బాగుపడ్డ వాళ్లే కానీ, చెడిన వాళ్లు లేరని పెద్దలంటారు. కానీ ఎక్కువ ధరల వద్ద కొంటే, ఏ వస్తువైనా నష్టాలు చూడాల్సిందే. అందుకు బంగారం మినహాయింపేమీ కాదు.కానీ, గత కొన్నేళ్ల నుంచి బంగారం మంచి రాబడులు ఇస్తోంది. డిఫరెంట్ అసెట్ క్లాసెస్లో తనకి కూడా ఓ మార్క్ను క్రియేట్ చేసుకుంది.నిఫ్టీతో పోలిస్తే బంగారం ఇచ్చిన వార్షిక రాబడి సగటు గత ఏడాది కాలంలో 30.7 శాతం, మూడేళ్ల కాలంలో 17.1 శాతం, ఐదేళ్లలో 14.3 శాతం, పదేళ్లలో 10.5 శాతంగా ఉంది.అదే సమయంలో నిఫ్టీ ఏడాదిలో 25.6 శాతం, మూడేళ్లలో 12.1 శాతం, ఐదేళ్లలో 16.3 శాతం, పదేళ్లలో 12.3 శాతం రాబడులు ఇచ్చింది.

ఈ లెక్కన ఈక్విటీ మార్కెట్స్తో సరిసమానంగా... ఇంకా చెప్పాలంటే కొద్దిగా ఎక్కువ రాబడులు ఇచ్చింది బంగారం.

మార్కెట్లలో తీవ్ర ఆటుపోట్లు, నష్టాలు, ట్రేడింగ్ రిస్కులు, ఒత్తిడులను భరిస్తూ వచ్చిన రాబడుల కంటే సింపుల్గా 'ఇన్వెస్ట్ అండ్ ఫర్గెట్' పద్ధతిలోనే బంగారం మంచి రాబడులు ఇస్తోందని రుజువవుతోంది.చాలా మందికి ఇన్వెస్ట్ మెంట్ ఆప్షన్స్, వాళ్లు అన్వేషించిన ఆప్షన్స్ తక్కువ ఉంటాయి. ముందుగా రియల్ ఎస్టేట్, బంగారం... తర్వాత ఫిక్స్డ్ డిపాజిట్స్ మాత్రమే మనకు తెలుసు.అయితే, ఈ మధ్యే మెల్లిగా ఈక్విటీస్, డెరివేటివ్స్, మ్యూచువల్ ఫండ్స్ వైపు జనం అడుగులు వేస్తున్నారు. ఇప్పటికీ స్టాక్స్, ఫండ్స్లో రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యం కేవలం 18.4 శాతం మాత్రమే.దేశంలో డీమ్యాట్ ఖాతాల సంఖ్య ఈ మధ్యకాలంలో భారీగా పెరిగింది. తాజా గణాంకాల ప్రకారం ఈ సంఖ్య 17 కోట్లు దాటింది.పెట్టుబడిగా బంగారం గురించి ఆలోచించే వాళ్లకు మార్కెట్లో గోల్డ్ ఈటీఎఫ్స్, గోల్డ్ ఫండ్స్, గోల్డ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్, సావరిన్ గోల్డ్ బాండ్స్, డిజిటల్ గోల్డ్ లాంటి వివిధ ఎంపికలు ఉన్నాయి. పేర్లు వేరైనా వీటి లక్ష్యం దాదాపు ఒకటే.. మంచి రాబడులు ఇవ్వడం.ఈటీఎఫ్స్: ఇవి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్. బంగారాన్ని నేరుగా కొనుగోలు చేస్తాయి. ఇవి స్టాక్ మార్కెట్లో యూనిట్స్ రూపంలో ట్రేడ్ అవుతాయి. హెచ్డీఎఫ్సీ గోల్డ్ ఈటీఎఫ్, యాక్సిస్ గోల్డ్ ఈటీఎఫ్, ఐసీఐసీఐ ప్రూ గోల్డ్ ఈటీఎఫ్ వంటివి మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వీటిపై సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) పర్యవేక్షణ ఉంటుంది. ఫిజికల్ గోల్డ్కు ఉత్తమ ప్రత్యామ్నాయం ఇది.గోల్డ్ ఫండ్స్: గోల్డ్ ఈటీఎఫ్స్ సహా గోల్డ్ మైనింగ్, ట్రేడింగ్ వంటి వాటిలో ఈ ఫండ్స్ పెట్టుబడులు పెడతాయి. ఎస్బీఐ గోల్డ్ ఫండ్ వంటివి అందుబాటులో ఉన్నాయి.

## 3,22,359 కోట్లుతో ఏపీ బడ్జెట్

చెందిన శాసనమండలి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం సభ వాయిదా తరువాత అసెంబ్లీ బయట వైయస్ఆర్ సీపీకి చెందిన ఎమ్మెల్సీలు మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వాన్ని దూషించడం, సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ లను పొగడ్తలతో ముంచేత్తడానికే బడ్జెట్ ప్రసంగంలో ప్రాధాన్యత ఇచ్చారని వారు మండిపడ్డారు. ఎన్నికల హామీల అమలుకు సంబంధించిన అంశాలు లేకుండా, అరకొర కేటాయింపులతోనే బడ్జెట్ ను ఆత్మస్తుతిపరనిందతో ముగించారని అన్నారు.

**బడ్జెట్ పేరుతో మరోసారి వంచన : బొత్స సత్యనారాయణ, శాసనమండలి ప్రతిపక్షనేత**

గత ప్రభుత్వాన్ని దూషిస్తూ... సీఎం, ఆయన తనయుడిని ప్రశంసలతో ముంచెత్తుతూ...కూటమి ప్రభుత్వం తాజా బడ్జెట్ ను ప్రవేశపెట్టడం చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. చట్టసభల్లో సభ్యుడుగా సుదీర్ఘ అనుభవం ఉంది. ఎప్పుడూ ఇలా పొగడ్తలతో బడ్జెట్ ను ముంచేయడం చూడలేదు. ఇటువంటి సంప్రదాయం కొత్తగా ఉంది. బడ్జెట్ ప్రసంగంలో ఎందుకు ఇన్నిసార్లు చంద్రబాబు, లోకేష్లను పొగడటం చేశారో అర్థం కాలేదు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలపై కేటాయింపులు ఎక్కడా లేవు. ప్రభుత్వం ప్రజలను మళ్ళీ మోసం చేసింది. సూపర్ సిక్స్ అంటూ గొప్పగా ప్రజలను నమ్మించారు. మహిళలకు తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15వేలు, నిరుద్యోగులకు రూ.3000 భృతి, రైతులకు రూ.20వేల భరోసా అన్నారు. కానీ వాటికి చేసిన కేటాయింపులు అరకొరగానే ఉన్నాయి. రాష్ట్రంలో 81 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. వారికి తల్లికి వందనం ఇవ్వలంటే దాదాపు రూ.12వేల కోట్లు అవసరం. కానీ కేటాయింపులు చూస్తే కేవలం రూ. 9,400 కోట్లు మాత్రమే. రాష్ట్రంలో కింద 52 లక్షల మందికి మా ప్రభుత్వంలో రైతుభరోసా ఇచ్చాం. ఈ రోజు అంతమందికి ఇరవై వేల చొప్పున సుమారు రూ.12వేల కోట్లు అవసరం. కానీ బడ్జెట్ లో కేటాయించింది నామమాత్రమే. మహిళలకు అట్టహాసంగా ఉగాది నుంచి ఉచిత బస్సు అన్నారు. దీనిపై ఎక్కడా ప్రస్తావనే లేదు. ఇక మూలధన వ్యయంపై పొంతన లేకుండా చూపించారు. గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో గత ప్రభుత్వంలో రూ.3000 కోట్లు మార్కెట్ ఇంట్రవెన్షన్ కింద నిధిని ఏర్పాటు చేసి, రైతులను ఆదుకున్నాం. ఈ కూటమి ప్రభుత్వంలో కేవలం రూ.300 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇదేనా రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి ప్రేమ? మిర్చియార్డ్ లో రైతుల కష్టాలను తెలుసుకునేందుకు వెళ్ళిన వైయస్ జగన్ గారిపైన కేసులు పెట్టారు. ఇప్పుడు బడ్జెట్ లో మిర్చి రైతులకు ధర లభించడం లేదు, కేంద్రం ఆదుకోవాలని ప్రస్తావించారు. ఈ రోజు వరకు ఒక్క బస్తా మిర్చి అయినా ప్రభుత్వం కొనుగోలు చేయించిందా? బడ్జెట్ సమావేశల్లో వైయస్ఆర్సీపీ నిర్మాణాత్మకంగా ప్రభుత్వ మోసాలు, వైఫల్యాలను ఎండగడుతుంది.

**ఉత్పాదక రంగానికి కేటాయింపులు లేవు :** కుంభా రవిబాబు, ఎమ్మెల్సీ

అంకెలే తప్ప అభివృద్ధి కనిపించని బడ్జెట్ ఇది. బడ్జెట్ అనేది భవిష్యత్ తరానికి సంబంధించి ఆలోచనలతో కూడుకున్నదై ఉండాలి. ఏ రంగంలోనూ స్పష్టత లేకుండా కేవలం రూ.3.26 లక్షల కోట్లు అంటూ అంకెలను ప్రకటించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, వెనుకబడిన వర్గాలకు ఎక్కడా బడ్జెట్ కేటాయింపులు సక్రమంగా లేవు. మూలధన వ్యయం గురించి చాలా అస్పష్టంగా పొందుపరిచారు. ఉత్పాదక రంగంపై కేటాయింపులు జరిగితే దానివల్ల అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ బడ్జెట్ లో ఉత్పాదకరంగాన్ని పూర్తిగా విస్మరించారు. ఉత్పాదకరంగంపై బడ్జెట్ కేటాయింపులు లేకుండా సంపద ఎలా సృష్టిస్తారు? ప్రజలను మోసం చేసే బడ్జెట్ ఇది. రైతాంగాన్ని, నిరుద్యోగులను విస్మరించారు. సూపర్ సిక్స్ కు సంబంధించి ఏ విషయం మీదా క్లారిటీ లేదు. మహిళలకు ఉచిత బస్సుకు కేటాయింపులు లేవు. నిరుద్యోగులకు మూడు వేల హామీ పై ప్రస్తావనే లేదు. రైతాంగాన్ని ఆదుకునేందుకు చేసిన కేటాయింపులు లేవు. బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ లోని డొల్లతనంపై ఖచ్చితంగా ప్రభుత్వంను నిలదీస్తాం. సామాన్య ప్రజానీకానికి ఈ బడ్జెట్ వల్ల ఒరిగేది లేదు. మాటలతో గారడీ చేసిన బడ్జెట్ ఇది. ఏ వర్గానికి ఎటువంటి ప్రయోజనం లేదు.

**మహిళలను వంచించిన కూటమి ప్రభుత్వం :** వరుదు కళ్యాణి, ఎమ్మెల్సీ

రాష్ట్ర బడ్జెట్ ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసింది. ప్రజలను నిట్టనిలువునా మోసం చేశారు. గత బడ్జెట్ లోనూ దారుణంగా ప్రజలను మోసం చేశారు. పూర్తి స్థాయిలో ఈ బడ్జెట్ లో అయినా హామీల అమలుకు కేటాయింపులు చేస్తారని ప్రజలు ఆశగా ఎదురుచూశారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులను మోసం చేశారు. ఇది పేదల వ్యతిరేక బడ్జెట్. మహిళలకు సూపర్ సిక్స్ లో పెద్దపీట వేస్తున్నామని హామీలు ఇచ్చారు. కానీ నేడు బడ్జెట్ లో వాటికి సంబంధించిన కేటాయింపులు కనిపించడం లేదు. మేనిఫేస్టోలో పెట్టిన ఏ అంశాన్ని అమలు చేసే పరిస్థితి లేదు. మహాశక్తి పథకంపై ఎంతో గొప్పగా చెప్పుకున్నారు. గత బడ్జెట్ లో మహాశక్తి పథకానికి నిధులు కేటాయించేశామంటూ హోంమంత్రి ఆర్భాటంగా సభలో మాట్లాడారు. గత బడ్జెట్ లోనూ, ఈ రోజు పూర్తిస్థాయి బడ్జెట్ లోనూ ఈ పథకానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఉచిత బస్సు ప్రయాణం అన్నారు. ఈ బడ్జెట్ లో దానికి సంబంధించిన ఊసే లేదు. తల్లికి వందనం, రైతుభరోసాకు అరకొర నిధులు కేటాయించారు. తల్లికి వందనం అమలుకు రూ.12,000 కోట్లు కావాలి. కానీ వారు తాజా బడ్జెట్ లో కేవలం 9,400 కోట్లు కేటాయించారు. జగన్ గారు సీఎంగా కొనసాగి ఉన్నట్లయితే గత ఏడాదితో పాటు ఈ ఏడాది కూడా ఈ పథకం ద్వారా విద్యార్థుల తల్లులకు డబ్బు జమ అయ్యేది. కానీ గత ఏడాది తల్లికి వందనంను కూటమి ప్రభుత్వం ఎగ్గొట్టింది. ఈ ఏడాది కూడా పూర్తి స్థాయిలో కాకుండా తక్కువగానే కేటాయింపులు చేశారు. గత ఏడాది ఆలస్యంగా పెట్టిన బడ్జెట్ లో తల్లికి వందనం కోసం రూ. 5,387 కోట్లు కేటాయించారు. ఆ నిధులు ఏమయ్యాయి? దీపం పథకంపై గత బడ్జెట్ సమావేశాల్లో చాలా గొప్పలు చెప్పారు. రాష్ట్రంలో దీపం పథకం కింద అర్హులైన లబ్ధిదారులు 1.55 కోట్ల మంది ఉంటే, వారిని 90 లక్షలకే కుదించారు. అంటే ఎంత దారుణంగా ప్రజలను మోసం చేశారో అర్థం చేసుకోవాలి. దీనికి గానూ రూ.4వేల కోట్లు అవసరం అయితే కేవలం రూ.2601 కోట్లు మాత్రమే కేటాయించారు. ఈ పథకానికి తూట్లు పొడిచారు. సున్నావడ్డీ కింద పదిలక్షల రూపాయల వరకు రుణాలు ఇస్తామన్నారు.

**సంక్షేమానికి కేటాయింపులు ఏవీ? : బొమ్మి ఇజ్రాయేల్, ఎమ్మెల్సీ**

ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు గానూ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఏ మేరకు కేటాయింపులు చేసిందో ఈ బడ్జెట్ లో స్పష్టత ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి. ఆర్భాటంగా రూ.3.20 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వం అప్పులతో ముంచేసిందంటూ ఆరోపణల చేస్తున్నారు. ఈ బడ్జెట్ సమావేశాల నాటికే రూ.1.19 లక్షల కోట్లు అప్పులు చేశారు. వీటిని ఏ పథకానికి వినియోగించారు? ఎన్నికల్లో ప్రతి విద్యార్థికి రూ.15వేలచొప్పున తల్లికి వందనం ఇస్తామన్నారు. గత ఏడాది పూర్తిగా ఎగ్గొట్టారు. ఈ ఏడాది కూడా తక్కువగా కేటాయింపులు చేశారు. చేనేత కార్మికులు సంబంధించిన కేటాయింపులు లేవు. పేదల ఇళ్ళస్థలాలు, పక్కగృహాల పైనా ఎక్కడా కేటాయింపులు కనిపించలేదు. ఈ పాలనను ప్రశ్నిస్తుంటే రెడ్ బుక్ రాజ్యాంగం ప్రకారం కేసులు పెడుతున్నారు.

**ఉద్యోగులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం : పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ**

గత ఏడాది ఎన్నికల సందర్భంగా ఉద్యోగులు, నిరుద్యోగులను కూటమి పార్టీలు హామీలతో ఆకట్టుకున్నారు. 2019లో జగన్ గారు ఉద్యోగులకు 29 శాతం ఐఆర్ ప్రకటించారు. 23 శాతం పీఆర్సీని ఇచ్చారు. కూటమి ప్రభుత్వం మంచి ఐఆర్ ఇస్తామని, పీఆర్సీని అమలు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. ఈ బడ్జెట్ లో ఐఆర్ ప్రకటిస్తారు, పీఆర్సీ కోసం కమిటీ వేస్తారని అందరూ ఆశగా ఎదురుచూశారు. కానీ ఎక్కడ దానిపై ప్రస్తావన లేదు. నిరుద్యోగులకు సంబంధించి మెగా డీఎస్సీ అని ప్రకటించి, ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. కొత్త ఉద్యోగాల గురించి ఎక్కడా ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు. నిరుద్యోగులకు ఇస్తామన్న భృతిపై కేటాయింపులు లేవు. విద్యార్థులకు గత ఏడాదికి సంబంధించి మూడు క్వార్టర్ల బకాయిలను కూడా చెల్లించలేదు. ఇప్పటి వరకు ఆరు క్వార్టర్ల ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో పెట్టారు. పరీక్షలు పూర్తవుతున్న నేపథ్యంలో బకాయిలు ఉన్నాయంటూ విద్యాసంస్థల యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. రాష్ట్రం అప్పుల పాలయ్యిందని గత ప్రభుత్వంపై నిందలు వేశారు. ఈ రోజు బడ్జెట్ లో జగన్ గారు 202324 లో కేవలం రూ.79 వేల కోట్లు మాత్రమే అప్పులు తీసుకువచ్చారని రాశారు. అన్ని పథకాలు అమలు చేసిన తరువాత కూడా చేసిన అప్పులు ఇవి. కానీ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలకు గానూ ఏ పథకాన్ని అమలు చేయకుండానే ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1.04 లక్షల కోట్లు అప్పులు చేస్తామని, గత ఏడాది రూ.98,576 కోట్లు అప్పులు చేశామని బడ్జెట్ లో ప్రకటించారు. బడ్జెట్ లోని డొల్లతనంపై సభలో నిలదీస్తాం.

**3వ తేదీన వీసీల బలవంతపు రాజీనామాలపై ఆధారాలు బయటపెడతాం**

రాష్ట్రంలో వీసీల రాజీనామాలపై మంత్రి నారా లోకేష్ కు ఆధారాలు ఇస్తామని చెప్పాం. పంతొమ్మిది మంది వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించారు. మూడో తేదీన అన్ని ఆధారాలను సమర్పించబోతున్నాం. వీసీలు ఇచ్చిన రాజీనామాల్లో ఏపీ ప్రభుత్వం నుంచి సూచనలు, ఉన్నత విద్యామండలి చైర్మన్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు రాజీనామా చేస్తున్నట్లు రాశారు. బలవంతంగా చేయించారనేది దానిని బట్టి అర్థమవుతోంది. వీసీల వద్దకు వెళ్లి టీడీపీ గుండాలు బెదిరించి రాజీనామాలు చేయించారు. దీనికి సంబంధించిన వీడియోలను కూడా సమర్పిస్తాం. ఈ ఘటనలపై మీడియాలో వచ్చి కథనాలు, వీడియోలను కూడా అందచేస్తాం. రెండు రోజుల్లో రాజీనామా చేయాలంటూ ఉన్నత విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశించారు. దీనిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి. వీసీలపై దాడులకు తెగబడిన వారికి నామినేటెడ్ పదవులు కూడా ఇచ్చారు.

# కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు సమావేశం

- ముఖ్య అతిధిగా కట్కూరి దేవేందర్

**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 28:**



పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో పరకాల మండలంలోని పోచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షులు నీరటి అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి హాజరైనారు. కార్యక్రమానికి దేవేందర్ రెడ్డి తో పాటుగా మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి, సమన్వయ కమిటీ సభ్యులు అల్లం రఘు నారాయణ, నలుబోలు కిష్టయ్య, బొజ్జం రమేష్, పల్లెబోయిన శ్రీనివాస్, కొత్తపల్లి రవి, కొలిపాక చందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. సమావేశంను ఉద్దేశించి కట్కూరి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఐక్యత కృషి చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

పోచారం గ్రామంలో పలు అభివృద్ధి పనులకై 5 కోట్ల 74 లక్షలు 8 వర్కులు మంజూరైనాయని గ్రామంలో 708 మందికి 51లక్షల 19వేయిల రైతు ఋణ మాఫీ జరిగింది, 443 మందికి 2కోట్ల 97లక్షలు రైతు భరోసా పథకం ద్వారా లబ్ది పొందారు, 256 ఇండ్లకు 7లక్షల 70వేయిల రూపాయలతో గృహ జ్యోతి పథం ద్వారా ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథం 268 మహిళలకు ₹500/రు లకు గ్యాస్ పంపిణీ, కల్యాణ లక్ష్మి షాదిముబారక్ పథం ద్వారా 14మందికి 14లక్షల 2వేయిలు మంజూరు, సిఎం అర్ఎఫ్ కింద 11 మందికి 3లక్షల 13వేయిలు మంజూరుఅయినాయి.ఒక్కరికీ ఎల్ఓసి రెండు లక్షలు రూపాయలు మంజూరు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 59 మందికి మంజూరు, మరియు 317 ఇందిరమ్మ ఇళ్లు, 31 మందికి రేషన్ కార్డులు మంజూరు అయినాయి. ఇవికాక మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, మహిళా సంఘాలకు రుణాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేసిందని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలి అని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పై పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ దేశంలో ప్రప్రథమంగా కుల జన గణన సర్వే చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కింది. బిసి కుల గణన, ఎస్సి వర్గీకరణ విషయంలో మాగ్రామంలో సమర్థవంతంగా ప్రతి ఇంటిని సర్వే చేయడం జరిగింది. రాష్ట్రంలో కుల జన గణన సర్వే చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపుతు గ్రామంలో పలు అభివృద్ధి పనులు, కావలసిన సిసి రోడ్డులు డ్రైనేజీ, లింక్ రోడ్డు కావాలని తీర్మానం చేసి హాజరైన కార్యకర్తలు, ప్రజలు సంతకాలు చేసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి పంపించారు.



## ఘనంగా మల్లన్న కళ్యాణ మహోత్సవం

- పాల్గొన్న ఎంపీ ఈటల

**జయభేరి, మేడ్చల్:**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో శుక్రవారం భ్రమరాంభ సహిత మల్లిఖార్జున స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా సాగింది. కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా ఆలయాన్ని పూలు,విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశారు. ఉదయం భ్రమరాంభ - మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం అగ్ని గుండాలు,పట్నం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు స్వామివారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకల్లో మల్కాజగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. వేడుకలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, అసెంబ్లీ కన్వినర్ మోహన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మల్లిఖార్జున్ ముదిరాజ్, సరస్వతి, బాలరాజ్, రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్‌యాదవ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్, నాయకులు కృష్ణగౌడ్, వెంకటేశ్ ముదిరాజ్, నాగరాజు, నర్సింగ్ యాదవ్, రాము యాదవ్, కృష్ణ, కిషన్, విక్రమ్, నవీన్, శ్రీకాంత్, యాదవ సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## బిట్స్ లో ఘనంగా నేషనల్ సైన్స్ డే

- పాఠశాలలో విద్యార్థులు ప్రిపేర్ చేసిన సైన్స్ ఎగ్స్ బిట్స్ ల ప్రదర్శన

**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 28:**

పరకాల పట్టణం లోని బిట్స్ పాఠశాలలో నేషనల్ సైన్స్ డే ను పురస్కరించుకొని సైన్స్ టీచర్స్ ప్రోత్సాహంతో విద్యార్థులు ఉత్సాహంగా తాము తయారు చేసిన ఎగ్జిబిట్స్ ను ప్రదర్శించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు తయారు చేసిన ఎక్సబిట్ లను విద్యార్థులు ఉపాధ్యాయులు సందర్శించి, తిలకించారు. అలాగే విద్యార్థులు తయారు చేసిన బిట్స్ గురించి తయారు, పనిచేసే విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో పాల్గొన్నారు విద్యారులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.




# మహిళా జర్నలిస్ట్ కు రు.14వేల ఆర్థిక సహాయం

- తోటి విలేకరుల... చేయూత
- ఐక్యతను చాటుకున్న కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు
- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేత

**జయభేరి, కాప్రా, ఫిబ్రవరి 28:**



సహచర మహిళా జర్నలిస్ట్ మమత తండ్రి కన్నయ్య ఇస్తారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. తోటి విలేకరులు వారికి తోచిన మేరకు మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులు మమత ను మౌలాలి హౌసింగ్ బోర్డ్ కాలనీ రాజీవ్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ విలేకరులతో కలసి పరామర్శించి రూ.14 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జర్నలిస్టులలో ఒక్కరికి కష్టం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు ఐక్యతగా ముందుకు వెళ్లడం ఒకరికొకరు సాయం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఆర్థిక సహాయం అందజేతలో కాప్రా ప్రెస్ క్లబ్బులకు సంబందించిన సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నర్సింహులు యాదవ్, దొమ్మటి కిరణ్ కుమార్, గుమ్మడి రోజరాణి, బెల్దే అశోక్, ఏంపల్లి పద్మారెడ్డి, వెంకట్, రామచంద్రమూర్తి, గంగి కృష్ణ, ముత్యం ముకేశ్ గౌడ్, జి.శ్రీనివాస్ రావు, గుమ్మడి హరి ప్రసాద్, నిరంత్ గౌడ్, కిర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ మాసం సందర్భంగా పీస్ కమిటీ సమావేశం

**జయభేరి, మేడిపల్లి :**

రాచకొండ కమిషనరేట్, మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏరియాలో రాబోయే రంజాన్ మాసం, హోలీ పండుగలను పురస్కరించుకొని పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్లో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసాం. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మేడిపల్లి గోవిందరెడ్డి మాట్లాడుతూ.. ప్రశాంత, శాంతియుత వాతావరణంలో రంజాన్ మాసాన్ని నిర్వహించుకోవాలని, సంస్కృతి సాంప్రదాయాలు వరిడవిల్లిలా, కులమత బేధాలు లేకుండా మతసామరస్యం పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు జరగకుండా పోలీస్ వారికి ముందస్తు సమాచారం అందించాలని, రాత్రిపూట బిజినెస్ నడుపుకునేవారు నియమ నిబంధనలను పాటించాలని పోలీసు వారికి సహకరించాలని, ప్రార్ధనలు చేసే ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మొత్తం మసీదు ఏరియా సీసీ కెమెరా నిఘా నీడలో ఉండాలని, ఎవరైనా మత విద్వేషాలు రెచ్చగొట్టే, ఇబ్బందులు కలిగించే మరియు సమస్యలు సృష్టించే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పోలీసు వారు మీకు 24 గంటలు అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా హాజరైన ముస్లిం మత పెద్దలు, మసీద్ కమిటీస్, ఆర్గనైజర్స్, కాలనీ కార్పొరేటర్స్, ప్రెసిడెంట్, ఇతర ప్రముఖులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి క్రైమ్ ఇన్స్పెక్టర్ బాలస్వామి, అందరూ ఎస్సైలు, సిబ్బంది, దాదాపు 100 మంది పాల్గొన్నారు.

# ఘనంగా సెయింట్ ఆన్స్ పాఠశాలలో సైన్స్ ఫేర్

- విద్యార్థులు లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలి : డాక్టర్ జైపాల్


**జయభేరి, మేడ్చల్ :**



మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని ఉమా నగర్ లో గల సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లుర్దురత్న, డాక్టర్ జైపాల్ సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ జైపాల్ సర్వికల్ మరియు బ్రెస్ట్ క్యాన్సర్ నివారణ నిమిత్తం నూతన ఔషధాల కోసం విశేషమైన పరిశోధనలపై 20 మంది శాస్త్రవేత్తలకు సారథ్యం వహించనున్నారని లుర్దు రత్న తెలిపారు. విద్యార్థులు చేసిన సైన్స్ ఎక్స్పరిమెంట్స్, కె.జి విద్యార్థులు చేసిన నృత్యాలు, యాక్టివిటీస్, చూసి వారు పిల్లలని అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ జైపాల్ మాట్లాడుతూ నిజాయితీ, పట్టుదల, లక్ష్యం ఉంటే తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరు అన్నారు. విద్యార్థులు ప్రస్తుత సమాజంలో ఆలోచన విధానాన్ని కలిగి ఉండాలని అన్నారు. మన చుట్టూ ఉన్న ప్రతి పరికరాన్ని ఎవరో ఒకరు కొన్ని సంవత్సరాలు కష్టపడి తయారుచేసినదేనని అన్నారు. మానవ జీవితం సైన్స్ తో ముడిపడి ఉందని, విద్యార్థులుగా మీరు కూడ భవిష్యత్తులో తక్కువ ఖర్చులో సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రాజెక్టులను తయారు చేయాలని తెలిపారు. చదివేటప్పుడు అర్థం చేసుకుని చదవాలని అర్థం కాకపోతే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. అదేవిధంగా చదువు అనేది మార్కుల కోసం కాకుండా కొత్తకొత్త విషయాలను, నైపుణ్యాలను వెలికి తీసే విధంగా ఉండాలని అన్నారు. అనంతరం వివిధ కార్యక్రమాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలం దృశ్య మూగజీవాల దాహాన్ని తీర్చుదాం

- GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**జయభేరి, ఎల్బీనగర్ :**

మన్సూరాబాద్ డివిజన్ కాస్మోపాలిటన్ కాలనీలోని GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి వేసవికాలం దృశ్య మూగజీవాలకు ప్రతి ఒక్కరి ఇంటి బయట వాటి దాహాన్ని తీర్చేందుకు నీళ్లను ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి వెటర్నరీ సిబ్బందితో కలిసి వారి ఇంటి బయట మూగజీవాల కొరకు నీళ్లను ఏర్పాటు చేసి విధంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం వివిధ కాలనీలలో అందరూ బయట వారి వాకిలి పైపులతో కడగకుండా ఒక బకెట్ నీళ్లతో చల్లుకోవాలని మరయు ఇతర అవసరాలకు వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని నీళ్లను వృధా చేయొద్దని సూచించారు. అదేవిధంగా ఎల్బీనగర్ ప్రజలందరూ మూగజీవాలు నీళ్లు తాగేందుకు ప్రతి ఒక్కరి ఇంటి బయట నీళ్లను బకెట్లలో, టాబులలో మరయు పెద్ద బాటిల్స్ ని కట్ చేసి వాటిలలో ఏర్పాటు చేయాలని కోరారు.

## నేల కూలిన భారీ వృక్షం

**జయభేరి, సికింద్రాబాద్ :**

బోయిన్ పల్లి లో భారీ వృక్షం ఒక్కసారిగా కూలిపోయింది.పాత కళ్యాణ్ థియేటర్ ప్రాంతంలో రహదారిపై ఒక్కసారిగా భారీ వృక్షం నేల కూలడంతో స్థానికులు,వాహనదారులు భయాందోళనకు గురయ్యారు.వృక్షం కూలిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. రహదారికి అడ్డంగా వృక్షం పడడంతో వాహనదారులు పాదుచారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు . ఎన్నో సంవత్సరాల నుండి ఉన్న వృక్షం కూలినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు జిహెచ్ఎంసి,కంటోన్మెంట్ సిబ్బందికి సమాచారం అందించడంతో వృక్షం కూలిన చోటుకి సిబ్బంది చేరుకుని వృక్షాన్ని తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.

## రీసర్వేలో కూడా పాల్గొనని కేసీఆర్ ఫ్యామిలీ

**జయభేరి, హైదరాబాద్:**

తెలంగాణ సర్కారుకు కేసీఆర్ ఫ్యామిలీ మరోసారి షాకిచ్చింది. కుల గణనలో పాల్గొనని వారికి తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 16 నుండి 28 వరకు అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. శుక్రవారం తో రెండో దఫా కులగణన సర్వే ముగిసింది. ఈ 12 రోజుల్లో కేవలం 15 వేల కుటుంబాలే సర్వేలో పాల్గొన్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే రీసర్వేలో కూడా కేసీఆర్ కుటుంబం పాల్గొనలేదని వారు తెలిపారు.

# విద్యాధికారిని పదవి విరమణ కార్యక్రమం

- ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది సర్వసాధారణం - ఎంపీ ఈటెల రాజేందర్

**జయభేరి, ఫిబ్రవరి 28:**



ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది సర్వసాధారణమని మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. తూంకుంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు , శామీర్ పేట మండల విద్యాధికారిని వసంతకుమారి పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆమెకు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటెల రాజేందర్, తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, మాజీ శాసనమండలి సభ్యులు కాటేపల్లి జనార్దన్ రెడ్డి మేడ్చల్ జిల్లా విధ్యాధికారిని విజయకుమారి హాజరై వసంతకుమారి ని పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా, ఇటు మండల విద్యాధికారిని గా ఆమె చేసిన సేవలను పలువురు కొనియాడారు. ప్రభుత్వ రంగంలో పనిచేసే ఉద్యోగులకు పదవి విరమణ అనేది తప్పని సరి అని ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. పదవుల్లో ఉన్నప్పుడు చేసిన సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జీ ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ అధ్యక్షతన వహించగా ఇందులో జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, ఎంఈఓలు, తూంకుంట పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదం జరిగిన ఘటన స్థలాన్ని పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం



**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ డివిజన్లోని శారదా నగర్ లో గుర్తు తెలియని వ్యక్తులు చెత్తాచెదారానికి నిప్పంటించడం వలన పక్కనే ఉన్నటువంటి ఎండిపోయిన చెట్లకు, గడ్డికి నిప్పంటుకోవటంతో అది కాస్త పెద్దగా మారి మంటలు ఎగసిపడుతున్నాయని సమాచారం రావడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి ఘటన స్థలాన్ని ఎల్. బి. నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వేసవికాలంలో ప్రజలు బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారాన్ని నిప్పంటించటం లాంటివి చేయకూడదని, వేసివి కాలం లో చెట్లని ఎండిపోయి కొంచం నిప్పు అంటిన అది పెద్దగా మారే ప్రమాదం ఏర్పడుతుందని, కావున ప్రజలు వేసవి కాలం లో అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. అగ్ని ప్రమాదం పట్ల వెంటనే స్పందించి మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బందిని వారు అభినందించారు.

# సైంటిస్టులుగా మారి దేశానికి సేవ చేయండి

- ప్రపంచాన్ని శాసిస్తున్నది సైన్స్
- ప్రతి ఒక్కరి జీవితం సైన్స్ తో ముడిపడి ఉన్నది
- విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి ఉండడం సంతోషం
- ఉమ్మడి మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 28 :**

గజ్వేల్ లోని సెయింట్ జేవీయర్ టెక్నో హై స్కూల్ లో జాతీయ సైన్స్ డే ను పునస్కరించుకొని సైన్స్ ఫెయిర్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మెదక్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి గజ్వేల్ మండల విద్యాధికారి కృష్ణ లు విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్టుల ను పరిశీలించి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచాన్ని శాసిస్తున్నది సైన్స్ అని సైన్స్ పట్ల విద్యార్థులకు ఆసక్తి ఉండడం సంతోషమన్నారు. సివి రామన్ జీవితం విద్యార్థులకు ఆదర్శం కావాలని విద్యార్థులు సైంటిస్టులుగా మారి దేశానికి సేవ చేయాలన్నారు మానవ జీవితంలో సైన్స్ అతి ముఖ్యమైనదని సైన్స్ లేకుంటే జీవితమే అంధకారం అయ్యేలాగా సైన్స్ అభివృద్ధి చెందిందని అన్నారు. సర్ సివి రామన్ లాంటి ఉన్నతమైన వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని విద్యార్థులకు సూచించారు. సైంటిస్టులు మన దేశానికి ఆహారం ఆరోగ్యం లాంటి ముఖ్యమైన కొరతలు సైన్స్ ద్వారానే పరిష్కారమయ్యే అన్నారు.

లౌకిక జ్ఞానం కొరవడుతున్న ఈ రోజులలో విద్యార్థులు ప్రయోగాత్మక ప్రత్యక్ష జ్ఞానం ద్వారా పిల్లల్లో మరింత ఆసక్తి పెరిగి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు బీజం పడుతుందన్నారు. పిల్లలు చేసిన మోడల్స్ ను పరిశీలించిన వారు పిల్లల సృజనాత్మకత వెలికి తీయడంలో పాఠశాల యాజమాన్యం కృషి బాగుందని అన్ని పాఠశాలు సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్.సి. రాజమౌళి మాజీ కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి ఉప్పల మెట్టయ్య ప్రిన్సిపాల్ సత్యం డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# ఆటో బోల్తా పడి విద్యార్థులకు తీవ్ర గాయాలు

- విద్యార్థులను పరామర్శించిన ఎస్ఎఫ్ఐ నాయకులు
- శ్రీ చైతన్య స్కూల్ మరియు సత్య సాయి స్కూల్స్ విద్యార్థులకు తీవ్ర గాయాలు
- వరుస ఘటనలు జాగుతుంటే ఎంఈఓ ఎం చేస్తున్నారు?
- విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోనటువంటి ఆర్టిఏ అధికారులు
- ఎస్ ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్

**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 28 :**



ఆటో బోల్తా పడి విద్యార్థులకు తీవ్ర గాయాలు. గాయపడ్డ విద్యార్థులను పరామర్శించిన ఎస్ఎఫ్ఐ నాయకులు. ప్రభుత్వ అధికారులను ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన స్వయంగా కలిసి వారికి వివరించి చెప్పిన అదే పద్ధతిన వ్యవహరిస్తున్నారు.ఏ స్కూల్ యొక్క బస్సుల ను, ఆటోలను ఎలాంటి తనిఖీలు చేయకుండా నిమ్మకు నీరెత్తిన విధంగా ఆర్టిఏ అధికారులు చూస్తూ ఉండిపోతున్నారు అని మండిపడ్డారు.

**విద్యార్థులు ప్రాణాలను పుట్టగొడుగులుగా రాలి పోతున్న పాటించుకొని అధికారులు**

మున్నటికి మొన్న ఒక స్కూల్లో బస్సు యాక్సిడెంట్ తర్వాత మరొక స్కూల్లో ఆటో బోల్తా మరియు ఇంకొక స్కూల్లో విద్యార్థుల ప్రాణాలు ఇలా విద్యార్థుల ప్రాణాలు పోతా ఉన్నా గాని అధికారులు మాత్రం ఏమాత్రం స్పందించక పోవడం సిగ్గుచేటు... ఇప్పటికైనా అధికారులు స్పందించాలి ప్రతి ఒక్క స్కూల్లో ఉన్నటువంటి బస్సుల యొక్క ఫిట్నెస్ లు చెక్ చేయాలి లేనియెడల వాటిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంలో ఎస్ ఎఫ్ ఐ టౌన్ ప్రెసిడెంట్ సుమయిర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

- పదవ తరగతి పరీక్షల్లో 10/10 జిపిఎస్ సాధించాలి
- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పెన్సిళ్లు చాకుమర్లు పెన్నులు అందజేత
- విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ

**జయభేరి, దేవరకొండ :**




విద్యతోపాటు సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. దేవరకొండ మండలంలోని ముదిగొండ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిళ్లు లబ్బర్లు చాకు మర్లు లయన్ నల్లమాద నారాయణరెడ్డి ఆర్థిక సహకారంతో శుక్రవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభ్యున్నతి కోసం కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థిలో దాగున్న విజ్ఞానాన్ని వెలికి తీసి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, నల్ల మాద నారాయణరెడ్డి ,డాక్టర్ పి జె సామ్సన్, లక్మారపు మల్లయ్య, నారాయణ సింగ్, ప్రధానోపాధ్యాయులు మాత్రు నాయక్, ఉపాధ్యాయులు తౌరీర్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయండి

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 28 :**



మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా మాదిగ బిడ్డలు మార్చి 1 నా అందరు జరుపుకోవాలని జగదేవపూర్ మండల కేంద్రంలో బుడిగే మహేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు,మాసపాక యాదగిరి మాదిగ జేఏసీ జగదేవపూర్ మండలం అధ్యక్షులు,ఎమ్మార్పీఎస్ జగదేవపూర్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు పిలుపునిచ్చారు.

జగదేవపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మాదిగ అమరవీరుల దినోత్సవం జరపాలని గ్రామ కమిటీలకు పిలుపు నిచ్చారు మాదిగ జాతి కోసం జరిగిన పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగాలు ఎప్పటికి ఈ మాదిగలు మరచిపోవద్దు అని అన్నారు 30 ఏండ్లు ఎబిసిడి వర్గీకరణ ఉద్యమంలో క్రియాశీలకంగా పోరాటం చేసి అమరులైన ప్రతి అమరునికి వారి త్యాగలకు జోహార్లు అర్పించాల్సిన భాధ్యత ప్రతి మాదిగ బిడ్డది అని అన్నారు. రేపు ప్రతి గ్రామం లో మాదిగ అమరుల దినోత్సవం జరపాలని కోరినారు.

ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మచ్చ గణేష్,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు జంగని బాలకృష్ణ, గడ్డమీది మల్లేశం, ఇటిక్యాల గ్రామ అధ్యక్షులు కడప కుమార్,పీర్లపల్లి గ్రామ అధ్యక్షులు అభి నర్సిములు స్వామి జెఎసి ఉపాధ్యక్షులు కర్రే యాదగిరి బాలపోచయ్య ఇటిక్యాల యూత్ అధ్యక్షులు ప్రశాంత్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు



## శ్రీబాలాజీ వేంకటేశ్వర కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ పార్టీ వేడుకలు

- ఆట పాటలతో సందడి చేసిన విద్యార్థులు
- విద్యార్థులు పోటీ ప్రపంచానికి దీటుగా అన్నింటిలో ముందుండాలి - కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ రామరాజు శ్రీనివాసరావు

**జయభేరి, ఫిబ్రవరి 28:**

ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని శ్రీ బాలాజీ వేంకటేశ్వర కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ రామరాజు శ్రీనివాసరావు అన్నారు. కేశవరంలో 202325 అకాడమి ఆఫ్ కామర్స్ ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నేటి సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అన్ని రంగాల్లో ప్రావీణ్యం సంపాదించాలని సూచించారు. అదేవిధంగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామరాజు శ్రీకాంత్ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కైరా మురళీ, డైరెక్టర్ ఫణి, ప్రిన్సిపల్ రవి, ధన్ రాజ్, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**జయభేరి, పరవాడ:**

సంస్కృతి గ్లోబల్ స్కూల్ నందు నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగాలను పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి తిలకించారు. మనిషి మనుగడకు సైన్స్ కీలకమని పేర్కొన్నారు.సిద్ధాంతాన్ని ఆమోదించే సైన్స్ మానవ జీవితంలో ఎలాంటి పాత్ర పోషిస్తుంది అనే విషయం పై సంస్కృతి గ్లోబల్ స్కూల్ ప్రయోగాల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కు అండగా నిలిచి కార్యక్రమం ను ఏర్పాటు సహాయం చేసిన సూర్యకళ, రూపమ్, సన,భార్గవి,హెన్నా, మధుమిత, శ్రీదేవి, ఉమ, అరుణ లను సీఈఓ కె. నిశాంత్ అభినందించారు. ఇలాంటి సైన్స్ డే కార్యక్రమంను స్కూల్ లోనే కాకుండా ఇంటిదగ్గర కూడా సొంతంగా మరిన్ని రూపకల్పనలు చేసే విధంగా ఆలోచించాలని అతను తెలిపారు.

## ఉపాధి హామీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి డిమాండ్



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలంలో ఉపాధి హామీ కార్మికులకు బకాయి పడ్డ ఆరు వారాల వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండలంలో తానం గ్రామంలో ఉపాధి హామీ కార్మికులు తో పని ప్రాంతంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ ఆరువారాలగా పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులకు వేతనాలు చెల్లించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ప్రతి వారం వేతనాలు చెల్లించాలని, పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని, తట్టకీ పారకి గుణపాంకి డబ్బులు చెల్లించాలని, మంచినీరు, టెంట్లు, మెడికల్ కిట్లు ఉంచాలని డిమాండ్ చేశారు. రోజుకి వేతనం 600 రూపాయలు చెల్లించాలని అన్నారు. ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గని శెట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు అప్పారావు, నాయుడు, పార్వతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గొన్న ఇంజనీరింగ్ కళాశాలలో మినీ జాబ్ మేళా




**జయభేరి, పరవాడ:**

స్థానిక గొన్న కళాశాలలో శుక్రవారం TANASVI, ST IGNITE కంపెనీలుచే ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయి. ఈ కంపెనీ లో ఈకం బాక్ ఎండ్ స్థానాలకు సెలెక్షన్స్ నిర్వహించారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలో గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు హాజరయ్యారు. ఈ క్యాంపస్ డ్రైవ్ కి 100 మంది విద్యార్థులు హాజరవగా అందులో 10 మంది విద్యార్థులు ఇంటర్వ్యూ పాసయ్యారు. ఈ కార్యక్రమంలో గొన్న కళాశాల సెక్రెటరీ గొన్న హెమ్ చంద్ నాయుడు గారు మాట్లాడుతూ కళాశాలలో వచ్చే ప్రతి ఒక్క అవకాశాన్ని విద్యార్థులు తప్పక వినియోగించుకొని వారి జీవితంలో అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు తమ జీవితాలలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని యాజమాన్యం కోరుకుంటుంది అని ఆయన తెలిపారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు

- సోదా రామకృష్ణ

**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 28:**

శుక్రవారం పరకాల మండలం వెంకటాపూర్ గ్రామంలో పరకాల మాజీ జెడ్పిటిసి సిలువేరు మొగిలి కూతురు రోష్నినాహరీష్ గార్ల వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ. ఈ కార్యక్రమంలో రామకృష్ణ తో పాటుగా మాజీ కౌన్సిలర్స్ పసుల రమేష్, నల్లెల్ల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## నకిరేకంటి పద్మజ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం

- ఉపాధ్యాయ వృత్తి దేశ నిర్మాణానికి తోడ్పడుతుంది.

**జయభేరి, దేవరకొండ :**

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని,విద్యార్థులకు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని, దేవరకొండ మండల విద్యాధికారి మాతృనాయక్, పాఠశాల ప్రిన్సిపల్ బేరీ రెబక అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (సోషల్) గా పని చేస్తూన్న నకిరేకంటి పద్మజ ~~పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతి~~థి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది పదవి విరమణ పొందుతున్న నకిరేకంటి పద్మజ చిత్తనూరు రంగయ్యను శాలువాల తో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాత్ర నాయక్, పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ రెబక మాట్లాడుతూ నకిరేకంటి పద్మజ గత 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేస్తూ,ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి దేశ నిర్మాణానికి తోడ్పడుతుందని అన్నారు.ఈ సందర్భంగా నకిరేకంటి పద్మజ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లిన సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలని, ఉత్తమ విద్యా బోధనతోనే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు పొందుతారని, పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం




**జయభేరి, దేవరకొండ :**

స్థానిక ఎం.కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ రామావత్ రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ విద్యార్థులు తమలోని సృజనాత్మక శక్తులను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె పృథు, భౌతిక శాస్త్ర అధ్యాపకులు జి. లింగారెడ్డి, గణిత శాస్త్ర అధ్యాపకులు Sk. ఆరీఫా, NCC CTO జి కోటయ్య, డాక్టర్ కే రేణుక, సైన్స్ అధ్యాపకులు నర్మదా దేవి, వెంకటయ్య, కమల, జగపతిబాబు, శ్రీనివాస్, యాదయ్య తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ విద్యార్థులు సాహితీ, అనూష, నాగరాజు, చిన్నారి, లలిత, అనిల్ తమ ప్రయోగాలతో ఆకట్టుకున్నారు.

# మాజీ మంత్రిపై మరో కేసు నమోదు

✍ జయభేరి, హైదరాబాద్:

బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావుపై మరో కేసు నమోదు అయింది బాచుపల్లి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. హరీష్‌రావు ఆయన అనుచరులు బెదిరిస్తున్నారని కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఏ 1 గా వంశీ కృష్ణ, ఏ 2 గా హరీష్‌రావు, ఏ3 సంతోష్ కుమార్, ఏ 4 గా పరుశురాములు పేర్లు చేర్చారు. బీఎస్ఎన్ యాక్ట్, ప్రకారం కేసు నమోదు చేసిన బాచుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరస్టయి బెయిల్‌పై విడుదల అయిన సమయంలో వంశీ కృష్ణ జైలు వద్ద మీడియాతో మాట్లాడారని దర్యాప్తు చేస్తున్న పంజాగుట్ట పోలీసులను విమర్శించడంతో పాటు, తనపై ప్రతీకారం తీర్చుకుంటామని వంశీ కృష్ణ మాట్లాడినట్లు చక్రధర్ గౌడ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే వంశీకృష్ణ చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి అభ్యంతకరమైన మాటలు లేవని తనను అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపించారని, న్యాయపోరాటం కొనసాగిస్తానని చెప్పడం వలనే తనపై అక్రమంగా కేసులు పెట్టారని వంశీ చెబుతున్నారు. కాగా ఈ కేసుకు సంబంధించి పోలీసుల దర్యాప్తు ఎలా ఉండబోతోందో చూడాలి.



గత ప్రభుత్వానికి అడ్డు తగిలిన వ్యక్తులను ఒక్కొక్కరిగా చంపేసుకుంటూ వస్తున్నారని, వాళ్లకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని ఆ పార్టీ నేత చక్రధర్ గౌడ్ అన్నారు. తనకూ ప్రాణ హాని ఉందని తన అంతు చూస్తామంటూ సోషల్ మీడియా వేదికగా బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజం కోసం కొట్లాడుతున్న గొంతుకలను కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. చావు ఏదో ఒకరోజు తప్పదు. కానీ సమాజం కోసం పోరాడి చావడానికి సిద్ధమేనన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా వ్యక్తి స్వేచ్ఛను హరించారని కోర్టు మెట్లెక్కిన మొట్టమొదటి వ్యక్తిని తానేనన్నారు. కేసు వెనక్కి తీసుకోమని కొన్ని శక్తులు తనను వెంటాడుతున్నాయన్నారు. ఈ క్రమంలో తనకు ఏమౌతుందోనని తన కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు.

కాగా మాజీ మంత్రి హరీష్‌రావు తన ఫోన్‌తో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితుల ఫోన్‌లను ట్యాప్ చేయించాడని సిద్ధిపేట కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్ ఆరోపించారు. తన ఫోన్ ట్యాప్ అయిందంటూ గత ఏడాది జూన్ 19న చక్రధర్‌గౌడ్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. కానీ పోలీసులు పట్టించుకోక పోవడంతో కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు చక్రధర్‌గౌడ్‌ను గతంలో విచారించిన పోలీసులు సరైన ఆధారాలు తీసుకు రావాలని సూచించారు.

ఈ మేరకు చక్రధర్‌గౌడ్ జూబ్లీహిల్స్ ఏసీపీని కలిసి ట్యాప్ అయినట్టు అనుమానిస్తున్న సెల్‌ఫోన్‌తో పాటు యాపిల్ కంపెనీ నుంచి ఫోన్ ట్యాప్ అయిందని వచ్చిన మెయిల్ కాగితాలు, ఇతర వివరాలను విచారణ అధికారులకు అందచేశారు. హరీశ్‌రావుకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాననే కక్షతో తనపై అనేక కేసులు పెట్టి జైలుకు పంపించారని చక్రధర్‌గౌడ్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రంగనాయకసాగర్ కుంభకోణాన్ని వెలుగులోకి తీసుకు వచ్చింది తానేనని ఆయన వెల్లడించారు.



## ఘనంగా ప్రపంచ ధర్జీల దినోత్సవం

✍ జయభేరి, పరవాడ:

మండల కేంద్రం అయ్యిన పరవాడలో శుక్రవారం ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా నవయుగ టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న టైలర్లు అందరూ కలుసుకొని ధర్జీల దినోత్సవం సందర్భంగా ఒకరి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకొన్నారు. ఈ సందర్భంగా సంఘ ప్రెసిడెంట్ వానపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో సీనియర్ టైలర్ వానపల్లి సూరిబాబుకు సభ్యులు అందరూ కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పరవాడ లావరాజు, సూరిశెట్టి నమశ్శివాయ, ఎస్ కే భాష, పరవాడ మల్లేష్, పెదపాడు శ్రీనివాసరావు, నక్క శ్రీనివాసరావు ,పెదపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా మాజీ ఎఫ్డిసి

- ఆర్థిక సాయం చేస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు




✍ జయభేరి, కొండపాక, ఫిబ్రవరి 28 :

కొండపాక మండలంలోని మార్పడ్గ గ్రామంలో గురువారం గుడికందుల భిక్షపతి అనే వ్యక్తి సైకిల్ పై వెలుతుండగా పిడ్స్ వచ్చి పడిపోయడు.పడగానే ఆయన తలకు గాయమైనది హుటాహుటిన సిద్దిపేట గవర్నమెంట్ హాస్పిటల్ తరలించి చికిత్స అందిస్తుండగా చనిపోయారు.ఇట్టి విషయం తెలుసుకున్న బిఆరెస్ పార్టీ మాజీ ఎఫ్డీసీ చెర్మేన్ వంటేరు ప్రతాప్ రెడ్డి గుడికంధుల భిక్షపతి నిరుపేద కుటుంబానికి వారి అనుచరులతో వారి భార్య మౌనిక గారికి 5000 రూపాయలు బిఆర్ఎస్ నాయకుల ద్వారా పంపించారు. ఈ కార్యక్రమంలో మార్పడ్గా బిఆరెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చెల్లపురం కనకయ్య, చిట్టుకుల నరసింహారెడ్డి, దున్నా సాయిలు, సవుల్ల తిరుపతి, వల్లంగల్ల నగేష్, డబ్బేట యాదగిరి, కొత్త కిష్టయ్య, లింగాపురం నర్సింలు ,మరియు తదితరులు పాల్గొన్నారు .



## నిజాయితీ చాటుకున్న కంట్రోలర్ దశరథం

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ ఆర్టీసీ బస్ స్టేషన్ లో ఓ మహిళా ప్రయాణికురాలు తన విలువైన మొబైల్ ఫోన్ ను మర్చిపోయి వెళ్ళింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న కంట్రోలర్ దశరథంకు మొబైల్ ఫోన్ దొరికింది. విచారణ జరిపిన అనంతరం సెక్యూరిటీ గార్డ్ సమక్షంలో శుక్రవారం బాధితురాలికి మొబైల్ ఫోన్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధితురాలు ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నిజాయితీ చాటుకున్న కంట్రోలర్ దశరథంను డిపో అధికారులు అభినందనలు తెలిపారు.


# వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం

✍ జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 28 :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో శుక్రవారం అమావాస్య అన్న ప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో కీర్తిశేషులు గుడాల బాలమ్మ జ్ఞాపకార్థం, అమావాస్య అన్నదానం గుడాల శ్రీనివాస్ సౌజన్యంతో, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ లింగం, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, గజ్వేల్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి మాట్లాడుతూ అన్నదానం మహాదానమని అమావాస్యనాడు అన్నదానం చేస్తే పుణ్యం లభిస్తుందని, గరుడ పురాణంలో చెప్పిన విధంగా మనం తెలిసి తెలియక చేసిన తప్పులు కూడా అమావాస్య నాడు అన్నదానం చేస్తే అవి తొలగిపోతాయని, పితృదేవతలకు శాంతి కలుగుతుందని అమావాస్య నాడు అన్నదానం మహా పుణ్య కార్యక్రమమని ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్, కైలాస ప్రభాకర్,గుడాల రాధాకృష్ణ, లక్ష్మణ్, గౌరీ శంకర్,కైలాస ప్రశాంత్,గంగిశెట్టి ఉమేష్, వెంకటేష్, సిరిపురం సత్యనారాయణ, కొమరవెల్లి సంపత్, ఉప్పల చంద్రశేఖర్, అమర్ నాథ్,సిద్ధి రాంచంద్రం, బుద్ధ శంకరయ్య, గందే సంతోష్, తదితరులు పాల్గొన్నారు



## పదవీ విరమణ శుభాకాంక్షలు



✍ జయభేరి, దేవరకొండ :

ZPHS బాలికలు దేవరకొండ ఉపాధ్యాయురాలు శ్రీమతి చిత్తనూరు పద్మజ స్కూలసిస్టెంట్, ZPHS కొండమల్లేపల్లి ఉపాధ్యాయులు పాశం అశోక్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ ల ఉద్యోగ విరమణ సందర్భంగా పెన్షనర్స్ సంఘం దేవరకొండ కార్యదర్శి అంకం చంద్రమౌళి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, ఆడిటర్స్ వనం బుచ్చయ్య, చెన్నయ్య, లోకేష్, మారం నారాయణ రెడ్డి, పెద్దన్న, మహ్మద్ అలీ, వీరయ్య, మౌలానా, గుమ్మడవల్లి కోటయ్య, సదానందం, చెరిపల్లి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెబకా, సిబ్బంది తదితరులు పాలుగోన్నారు.

# స్మశాన వాటికకు స్థలం కెటాయించాలని ఆందోళన

- మృతదేహంతో గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన
- తాత్కాలిక పరిష్కారం చూపిన గజ్వేల్ మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్


✍ జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 28 :



స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని నిరసన వ్యక్తం చేస్తూ శుక్రవారం గజ్వేల్ ఆర్డిఓ కార్యాలయం వద్ద ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి గ్రామ ముస్లింలు మృతదేహంతో ఆందోళనకు దిగారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన ఎర్రవల్లి గ్రామస్తులు తమకు అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇస్తూ గజ్వేల్ పట్టణ శివారులోని ఆర్ అండ్ ఆర్ కాలనీకి తరలించగా, ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ముస్లింలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలుగా తాము పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు స్మశానవాటిక కైనా స్థలం కేటాయించాలని కలెక్టర్, ఆర్డిఓ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఫలితం లేకపోగా, మృతి చెందిన ముస్లింలను ఎక్కడ దహన సంస్కారాలు చేయాలో అర్థం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము విదిలేని పరిస్థితులలో స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ మృతురాలు నజియా మృతదేహంతో గజ్వేల్ ఆర్డిఓ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగినట్లు తెలిపారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన ఎర్రవల్లి గ్రామానికి స్మశాన వాటిక స్థలం కేటాయించే వరకు తాము ఆందోళన విరమించేది లేదని ఆర్డీవో కార్యాలయం వద్ద వారు భీష్మించుకు కూర్చున్నారు. అలాగే ముస్లింలు ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ క్రమంలో గజ్వేల్ మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్ అక్కడ చేరుకొని తాత్కాలిక పరిష్కారం చూపారు. మృతురాలు నజియా మృతదేహాన్ని గజ్వేల్ పట్టణంలోని దర్గాకు తరలించి పరిష్కారం చూపడం పట్ల ఎర్రవల్లి ముస్లింలు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

- గజ్వేల్ లో రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలు ప్రారంభం




✍ జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 28 :

విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ ఐఓసి వద్ద రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలను జిల్లా అధ్యక్షులు నిమ్మ రంగారెడ్డితో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుండగా, గత ఏడాది కాలంలో వివిధ సందర్భాలలో క్రీడలను నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తున్నట్లు స్పష్టం చేశారు. క్రీడలకు కులాలు, మతాలు, వర్గాలు, ప్రాంతాలు అంటూ ఏమి ఉండవని, ఎవరైనా నైపుణ్యతను చాటి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చని సూచించారు. ప్రస్తుతం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ జాతుతున్న క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారేనని గుర్తుచేస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకొని క్రీడాకారులు, యువత, విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## సోదా రామకృష్ణ పరామర్శ



✍ జయభేరి, పరకాల, ఫిబ్రవరి 28:

శుక్రవారం పరకాల మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో కీ.,శే., ముల్కలపల్లి బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ. ఈ కార్యక్రమంలో రామకృష్ణతో పాటుగా 7వ వార్డు మాజీ కౌన్సిలర్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓఎస్ డి పదవి నుండి మల్లారెడ్డి ని తొలగించాలి


- కే యూ ఐక్య విద్యార్థి సంఘం
- మల్లారెడ్డికి యూనివర్సిటీ పరిపాలనలో ఎలాంటి పదవులు ఇవ్వకూడదు

✍ జయభేరి, హన్మకొండ, ఫిబ్రవరి 28:



కాకతీయ యూనివర్సిటీ పరిపాలనలో మల్లారెడ్డికి ఎలాంటి పదవులు ఇవ్వకూడదని, ఆయనను ఓ.ఎస్.డి పదవి నుంచి తొలగించాలని కేయూ ఐక్య విద్యార్థి సంఘం నాయకులు విశ్వవిద్యాలయ ఉపకులపతి (వీసీ) ప్రతాప్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ, గతంలో మల్లారెడ్డి అసోసియేట్ ప్రొఫెసర్ నియామకం విషయంలో రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి విచారణ రిపోర్టు కోరినప్పటికీ, ఆయన రిజిస్ట్రార్‌గా ఉండగా దాన్ని దాచిపెట్టారని ఆరోపించారు. అలాగే క్యాంపస్‌లో విద్యార్థులు, ఉద్యోగుల పట్ల అమానుషంగా ప్రవర్తించడం, చిన్నస్థాయి ఉద్యోగులకు అవమానకరంగా మాట్లాడడం వంటి ప్రవర్తనలకు పాల్పడ్డ మల్లారెడ్డిని వెంటనే ఓ.ఎస్.డి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి నాయకులు మరింత వివరిస్తూ, అసోసియేట్ ప్రొఫెసర్‌గా అర్హత లేకుండా నియామకం పొందడం, తాను సీనియర్ ప్రొఫెసర్‌గా చలామణి కావడం, తన విభాగంలోని విద్యార్థులకు తరగతులు చెప్పకపోవడం, నియామకం అయినప్పటి నుండి విద్యాబోధనను పూర్తిగా విస్మరించడం వంటి విషయాలను ప్రస్తావించారు. అలాగే గతంలో పరీక్షల విభాగం కంట్రోలర్‌గాను, సైన్స్ డీన్‌గాను ఉన్న సమయంలో పరిపాలనా దక్షతలో పూర్తిగా విఫలమయ్యారని, అనేక అక్రమాలకు తావిచ్చారని ఆరోపించారు. ఓ.ఎస్.డి పోస్టు రద్దు అయ్యేంతవరకు ఉద్యమం కొనసాగిస్తాం అని అన్నారు. విద్యార్థి సంఘాల నేతలు మల్లారెడ్డికి పదవులు ఇవ్వొద్దని అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ యూనివర్సిటీ యాజమాన్యం స్పందించలేదని విమర్శించారు. ఇప్పటికైనా అతనికి ఎలాంటి పదవులు ఇవ్వకూడదని స్పష్టం చేస్తూ, యూనివర్సిటీ పరిపాలనలో అతనికి పాత్ర కల్పిస్తే తీవ్ర పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఇక పరీక్షల విభాగం స్క్రాప్ అమ్మకాలలో అక్రమాలకు పాల్పడ్డ అధికారులకు మల్లారెడ్డి సహకారం అందించారని, దాని ప్రతిఫలంగా రిజిస్ట్రార్ పదవిని కైవసం చేసుకుని విశ్వవిద్యాలయ అభివృద్ధిని పదేళ్లు వెనక్కి తీసుకెళ్లాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కేయూ ఐక్య విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పెండ్లికి రావాలంటూ ఆహ్వానం పత్రిక అందజేత



✍ జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 28 :

సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరి శంకర్ ను వర్గల్ మండల ఓబిసి మోర్చా మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వర్గల్ మండల ఓబిసి మోర్చా మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం మార్చి 06న జరిగే వివాహానికి రావాలంటూ ఆహ్వానించారు.



# 6 కోట్లతో తీస్తే 55 కోట్లు..

మంజుమ్మెల్ బాయ్స్, ప్రేమలు, కిష్కింద కాండం, రైఫిల్ క్లబ్.. లేటెస్ట్ గా మార్కో.. ఇలా మలయాళ సినిమాలు ఓటీటీలో దుమ్ము రేపుతున్నాయి. సహజత్వానికి దగ్గరగా ఉండడం, థ్రిల్లింగ్ అంశాలు పుష్కలంగా ఉండడంతో మాలీవుడ్ సినిమాలకు డిజిటల్ స్ట్రీమింగ్ లో మంచి ఆదరణ దక్కుతోంది. ఈ నేపథ్యంలో ఓటీటీ ఆడియెన్స్ ను అలరించేందుకు మరో మలయాళ బ్లాక్ బస్టర్ మూవీ స్ట్రీమింగ్ కు వస్తోంది. అదే ప్రముఖ నటుడు అసిఫ్ అలీ నటించిన రేఖా చిత్రం. ఈ ఏడాది జనవరి 09న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం మలయాళ ఆడియెన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ సినిమా 2025 లో అత్యధిక కలెక్షన్లు రాబట్టిన మలయాళ సినిమాల్లో ఒకటిగా రికార్డును క్రియేట్ చేసింది. కేవలం 6 కోట్ల బడ్జెట్ తోనే తెరకెక్కిన రేఖా చిత్రం సినిమా రూ.55 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. థియేటర్లలో ప్రేక్షకులను విశేషంగా మెప్పించిన ఈ బ్లాక్ బస్టర్ మూవీ ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ సోనీ లివ్ రేఖా చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుంది. తాజాగా ఈ సినిమా స్ట్రీమింగ్ కు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడింది. మార్చి 7 నుంచి రేఖా చిత్రం ఓటీటీలోకి అందుబాటులోకి రానున్నట్లు సోషల్ మీడియా ద్వారా ప్రకటించింది సోనీ లివ్.

'అందరూ మర్చిపోయిన నేరం.. పాతిపెట్టిన నిజాన్ని వెలికితీసే సమయం ఆసన్నమైంది. మార్చి 7న రేఖాచిత్రం సోనీలివ్‌లో చూసేయండి' అంటూ రేఖా చిత్రం ఓటీటీ స్ట్రీమింగ్ పై అప్ డేట్ ఇచ్చింది సోనీ లివ్. మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ రేఖా చిత్రం స్ట్రీమింగ్ కు రానుంది.

# హీరోయినే అవలేదు.. అప్పుడే రూ.కోట్లకు కోట్లు, మాల్ ఓపెనింగ్‌లు..



ఆమె ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేయగా ఓ రేంజ్‌లో వైరలయ్యాయి. ఇప్పుడు అదే క్రేజ్ తో ఒక బాలీవుడ్ సినిమాలోనూ అవకాశం సంపాదించుకుంది. బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా తెరకెక్కిస్తోన్న 'ది డైరీస్ ఆఫ్ మణిపూర్' లో మోనాలిసా ప్రధాన పాత్రలో నటిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఆమె ఓ బ్రాండ్ ఈవెంట్ కోసం స్పెషల్ ఫ్లైట్‌లో కేరళ వెళ్లింది. ఆ వీడియోలతో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది ఈమె. ఇటీవల నటి హనీరోజ్ ను వేధించిన కేసులో ప్రముఖ వ్యాపారవేత్త బాబీ చెమ్మనూరు అరెస్టై బెయిల్ పై రిలీజ్ అయ్యాడు. ఇప్పుడు అతను కేరళలో మరో బంగారు ఆభరణాల దుకాణాన్ని ప్రారంభించాడు. ఇప్పుడిదే ఈవెంట్ కు స్పెషల్ గెస్ట్ గా కోట్ల రూపాయిలు ఆఫర్ చేసి మరీ మోనాలిసాను పిలిచాడు బాబీ. ఈ సందర్భంగా ఆమెను చూసేందుకు స్థానికులు భారీగా తరలివచ్చారు. ఇదే ఇవెంట్ లో రెడ్ కలర్ డ్రెస్, ఒంటినిండా ఆభరణాలతో ఎంతో అందంగా కనిపించింది మోనాలిసా. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో బాగా వైరలవుతున్నాయి. వీటిని చూసిన నెటిజన్లు మోనాలిసా రేంజ్ మారిపోయిందంటూ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



# సంతూర్ మమ్మీ గుర్తుందా..?

టాలీవుడ్ టైర్2 హీరోల్లో విశ్వక్ సేన్ ఒకడు. 'ఈ నగరానికి ఏమైంది', 'ఫలక్‌నుమా దాస్', 'HIT: ది ఫస్ట్ కేస్', 'పాగల్', 'అశోక వనంలో అర్జున కళ్యాణం', 'ఓరి దేవుడా', 'దాస్ కా దమ్కీ', 'గామి', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' లాంటి హిట్ చిత్రాలను తన ఖాతాలో వేసుకున్నాడు విశ్వక్ సేన్. ఇక గత ఏడాది నవంబర్‌లో రిలీజ్ అయిన 'మెకానిక్ రాకీ' మూవీ విశ్వక్ సేన్ కెరీర్‌లో ఫస్ట్ ఫ్లాప్ మూవీగా నిలిచింది. ఆ తర్వాత మూడు నెలల్లోనే 'లైలా' మూవీని థియేటర్లలోకి తెచ్చాడు విశ్వక్ సేన్. ఇందులో ఆకాంక్ష శర్మ హీరోయిన్. మరి ఇంతకీ ఈ ఆకాంక్ష శర్మ ఎవరని అనుకుంటున్నారా.? ఈ అమ్మడు మహేష్ బాబుతో ఓ యాడ్‌లో కూడా నటించింది. 'ఇచ్చుకుందాం బేబీ' అంటూ రిలీజ్ అయిన సాంగ్‌లో టూ పీస్ బికినీలో సెగలు రేపింది హీరోయిన్ ఆకాంక్ష శర్మ. టాలీవుడ్‌లో ఈమె కొత్త అయినప్పటికీ.. బాలీవుడ్‌లో ఈ అమ్మడు మంచి గుర్తింపు తెచ్చుకుంది. సింగర్ బాద్‌షాతో కలిసి పలు ఆల్బమ్స్ చేసిన ఆకాంక్ష.. హీరో టైగర్ ష్రాఫ్‌తో 'డిస్కో డ్యాన్సర్ 2' మూవీలో డ్యాన్స్ చేసింది. అంతేకాదు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి 'సంతూర్' యాడ్‌లో కూడా చేసింది ఈ బ్యూటీ. ఆ యాడ్‌లో కనిపించే 'సంతూర్' మమ్మీ మన ఆకాంక్ష శర్మనే.. ఈ సంతూర్ యాడ్ తర్వాత ఆకాంక్షను ఆఫర్లు వెతుకుంటూ వచ్చాయి. అందులో ఒకటి విశ్వక్ సేన్ 'లైలా' మూవీ.

# భజరంగీ భాయ్ మున్నీ పాప గుర్తుందా..

భజరంగీ భాయిజాన్ మూవీ విషయానికి వస్తే, పాకిస్తానీకి చెందిన ఓ మూగ చెవిటి పాప మున్నీను తన కన్నవారి వద్దకు చేర్చడానికి భారతీయ యువకుడు ఎన్నిసమస్యలు ఫేస్ చేశాడు అనేది ఈ సినిమా కథ. ఇందులో హర్షాలీ మల్హోత్రా మున్నీ ప్రాతలో నటించగా, సల్మాన్ ఖాన్ భారతీయ యువకుడి పాత్రలో నటించారు. భజరంగీ భాయిజాన్ మూవీ విషయానికి వస్తే, పాకిస్తానీకి చెందిన ఓ మూగ చెవిటి పాప మున్నీను తన కన్నవారి వద్దకు చేర్చడానికి భారతీయ యువకుడు ఎన్నిసమస్యలు ఫేస్ చేశాడు అనేది ఈ సినిమా కథ. ఇందులో హర్షాలీ మల్హోత్రా మున్నీ ప్రాతలో నటించగా, సల్మాన్ ఖాన్ భారతీయ యువకుడి పాత్రలో నటించారు. ఈ మూవీలో మున్నీగా హర్షాలి చాలా క్యూట్‌గా కనిపిస్తూ.. మాటలు లేకున్నా, తన హావభావాలతో అందరినీ కట్టిపడేసింది. సినిమాలో ఈ చిన్నారిని చూసి కంట తడి పెట్టనివారు ఉండరు అనడంలో అతిశయోక్తి లేదు. ఎందుకంటే? అంతలా మున్నీ పాత్రలో ఒదిగిపోయింది ఈ క్యూట్ గర్ల్.








# రియల్ లైఫ్ హీరో..

## ఆ లేడీ క్రికెటర్‌కు అండగా శివకార్తికేయన్..

కోలీవుడ్ స్టార్ హీరో శివకార్తికేయన్ గురించి చెప్పక్కర్లేదు. యాంకర్ గా బుల్లితెరపై సినీప్రయాణం స్టార్ట్ చేసి ఇప్పుడు హీరోగా తనకంటూ ఓ ఫాలోయింగ్ క్రియేట్ చేసుకున్నాడు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి స్టార్ స్టేటస్ సొంతం చేసుకున్నాడు. గతేడాది అమరన్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. ఆ సినిమా విజయాన్ని సాధించి, అనేక కోట్లు వసూలు చేసి, రికార్డు సృష్టించింది. ఇక ఫిబ్రవరి 14న చెన్నైలో 100వ రోజు విజయోత్సవ వేడుక జరిగింది. ఇందులో సాయి పల్లవి కథానాయికగా నటించగా.. డైరెక్టర్ రాజ్ కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించారు. ఇదిలా ఉంటే.. తాజాగా నటుడు శివకార్తికేయన్ కు సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరలవుతుంది. వెండితెరపై హీరోగానే కాకుండా అతడు రియల్ లైఫ్ లోనూ హీరోగానూ మారాడు.

2018లో కేరళలోని వయనాడ్‌లో భారీ వరదలు సంభవించాయి. ఆ సమయంలో ఎంతో మంది ఆస్తులు, ఇళ్లు, సంబంధాలు కోల్పోయారు. ఆ సమయంలో తనతో పాటు ఆ చిత్రంలో నటించిన క్రికెటర్ సజనా సంజీవన్ కు నటుడు శివకార్తికేయన్ సహాయం చేశాడు. ఈ విషయాన్ని క్రికెటర్, నటి సజనా సంజీవన్ 'కనా' సినిమాలో వెల్లడించారు. సజనా మాట్లాడుతూ... '2018లో వయనాడ్ ప్రాంతం మొత్తం తీవ్రమైన వరదలకు గురైనప్పుడు, నటుడు శివకార్తికేయన్ సర్ నాకు ఫోన్ చేసి ఏదైనా సహాయం కావాలా అని అడిగారు. నా క్రికెట్ సామాగ్రి అంతా పోయిందని చెప్పాను. కానీ నాకు కేవలం స్పైక్స్ షూస్ కావాలని అడిగాను. వారం రోజుల్లోనే షూస్ నాకు పంపించారు ' అంటూ చెప్పుకొచ్చింది సజన.

దీంతో ఇప్పుడు శివకార్తికేయన్ పై ప్రశంసలు కురిపిస్తున్నారు నెటిజన్స్. ఎంత ఉన్నత స్థాయికి వెళ్లినా, నటుడు శివకార్తికేయన్ ఇప్పటికీ సామాన్యుల గురించే ఆలోచిస్తారని కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం శివకార్తికేయన్ పరాశక్తి, SK 23 వంటి చిత్రాల్లో నటిస్తున్నారు. పరాశక్తి సినిమా ఆగస్టు లేదా అక్టోబర్ లో విడుదల కానుంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com